# 6

# రోమీయులకు: విశ్వాసముచే నీతిమంతులుగా తీర్చబడుట

**శీర్షిక**

ఇది పౌలు తొలి పత్రిక లేక ఉత్తరం. అన్నియు పొందినవారి పేరునుబట్టి పిలువ బడ్డాయి. "రోమాలో ఉన్న దేవుని ప్రియులకందరికి" ప్రత్యేకించి "పరిశుద్ధులకు" లేక క్రైస్తవులకు ఈ ఉత్తరం సంబోధించబడింది (1:7).

**పూర్వ చరిత్ర**

పౌలు 13 లేక 14 పత్రికలు వ్రాశాడు (హెబ్రీయులకు: "ప్రోత్సాహపు వాక్యం" అనే వ్యాసం చూడు). అతని (పత్రికలు) ఉత్తరాలు – స్థానిక సంఘాలకు ఉత్తరాలు (రోమీయులనుండి – 2 థెస్సలొనీకయులవరకు) మరియు వ్యక్తిగతమైన ఉత్తరాలు (1 తిమోతి – ఫిలేమోను లేక హెబ్రీయులకు).

పౌలు ఉత్తరాలలో రోమీయులకు మొదట పెట్టబడింది, అది మొదట వ్రాయబడినదని కాదు, కాని అది పౌలు యొక్క సామర్థ్యాన్ని కనుపరచునదని. పౌలు ఉత్తరాల్లో అనేకములవలె కాక, స్థానిక సంఘంలో ఉన్న ప్రత్యేకమైన సమస్యలకు బదులివ్వదు; అయితే, "వేరు దగ్గరనుండి ఫలంవరకు క్రైస్తవ్యాన్ని గూర్చి కుదించబడిన ప్రతిపాదన అది."

మొదట్లోను, చివరలోను ఈ రచనకు పూర్వ చరిత్ర యివ్వబడింది (1:9–13; 15:22–32; 16:1, 23). పౌలు ఈ సమయంలో అకయలో (ప్రత్యేకించి, కొరింథులో) ఉన్నాడు. యెరూషలేములోని పేదలైన పరిశుద్ధులకొరకు ద్రవ్యం పోగు చేయడం ముగించాడు. గనుక, ఆ సమయంలో పౌలు తన మూడవ సువార్త ప్రయాణాన్ని ముగించాడు. యెరూషలేముకు బయలు వెళ్లడానికి ముందు కొరింథులో ఉన్న మూడు నెలల కాలంలో పౌలు ఈ ఉత్తరం వ్రాసియుండవచ్చు (అపొస్తలుల కార్యములు 20:2, 3; రోమా 16:1 గమనించు – మరియు కెంక్రేయ కొరింథుకు ప్రధానమైన సముద్ర ఓడరేవు). కాలం రమారమి క్రీ.శ. 57 లేదా 58 ఆరంభ కాలం కావచ్చు.

రోముకు వెళ్లాలనేది పౌలుకు దీర్ఘ కాలపు కోర్కె అయ్యింది (అపొస్తలుల కార్యములు 19:21 గమనించు). అతని ప్లాన్ మొదట యెరూషలేముకు వెళ్లడం, ఆ తరువాత

రోముకు వెళ్లడం, అక్కడనుండి స్పెయిన్‌కు వెళ్లాలని. రోములో ఉన్న క్రైస్తవులకు పౌలు వ్రాసినప్పుడు, యెరూషలేముకు చేరుకున్నాక అతడు చావవచ్చునని ఎరుగును (అపొస్తలుల కార్యములు 20:22–25; 21:13, 14). గనుక, వ్రాయడంలో అతనికి పలు ఉద్దేశాలున్నాయి: అతడు రోముకు రాగలిగినట్టయితే, ప్రయోజనకరమైన సందర్శనం జరుగుతుందని అతని ఉత్తరమే రుజువు చేస్తుంది. ఈ ఉత్తరం తన సందర్శనానికి మార్గం సరాళం చేయబడుతుందని అతడు భావిస్తున్నాడు. ఏదియెలాగున్నా, అక్కడికి వెళ్లకుండ అడ్డగింపబడినట్టయితే, తన సందర్శనం ద్వారా ఏమి సాధించాలనుకున్నాడో, దానిలో ఎక్కువ భాగం తన ఉత్తరం సాధిస్తుందని నిరీక్షింపబడింది (1:11).

ఈ రచన సహజంగా రెండు భాగాలుగా విభాగింపబడుతుంది: మొదటి ఎనిమిది అధ్యాయాల బోధ "సిద్ధాంత" సంబంధమైనది, యిది ఈ రచనకు గుండెవంటిది. చివరి ఎనిమిది అధ్యాయాలు వర్తింపజేయు భాగం – మొదటి ఎనిమిది అధ్యాయాల్లో తెలియజేయబడిన సత్యాలకు సంబంధించి అభ్యాస సంబంధమైన విషయాలు చివరి ఎనిమిది అధ్యాయాల్లో ఉన్నాయి (అవుట్‌లైన్ చూడు).

"విశ్వాసమువలన నీతిమంతులుగా తీర్చబడుట" అనేది ఈ గ్రంథం యొక్క చర్చనీయాంశం. పౌలు 1:17లో తన సిద్ధాంత వ్యాసాన్ని హబక్కూకు 2:4ను కోట్ చేస్తూ తెలిపాడు: "వ్రాయబడిన ప్రకారము, '*నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించును*.' " గలతీయులకు ముందుగా వ్రాసిన ఉత్తరంలోని పలు తలంపులను పౌలు రోమీయులకు వ్రాసిన పత్రికలో విశదీకరించుతున్నాడు (గలతీయులకు: "క్రీస్తునందు స్వాతంత్ర్యం" అనే వ్యాసాన్ని చూడు). రోమీయులకు వ్రాసిన పత్రికలో కొన్ని భాగాలు గ్రహించడానికి కష్టమైనవి (2 పేతురు 3:15, 16), దాన్ని అర్థం చేసికొనడానికి కృషి చేసినట్టయితే గొప్ప లాభాలను అది యిస్తుంది. "రోమా పత్రికలోని సత్యాన్ని నీవు పొందేవంటే, దేవుడు నిన్ను పొందును" అని ఒక ఉపాధ్యాయుడు అంటుండేవాడు!

**అవుట్‌లైన్**

పరిచయం (1:1–17).

I. సిద్ధాంత సంబంధమైనది (1:18–8:39).
  A. శిక్షావిధి (తీర్పు) (1:18–3:20).
    1. అన్యజనులు.
    2. యూదులు.
  B. నీతిమంతులుగా తీర్చబడుట (3:21–5:21).
  C. పరిశుద్ధపరచబడుట (6; 7).
  D. మహిమపరచబడుట (8).

II. అభ్యాస సంబంధమైన (9–16).
  A. వివరణ (9–11). నీతిమంతులుగా తీర్చబడడం

సమాధానపరచబడింది:

1. ఇశ్రాయేలుకు చేయబడిన వాగ్దానాలు.
2. దేవుని విశ్వాస్యత.

B. వర్తింపు (12:1-15:13).

ముగింపు (15:14-16:27).

**రోమా పత్రికనుండి పాఠాలు**

విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడడం అనే సిద్ధాంతం బైబిల్లో బహు ఆదరణ కలిగించునదై ఉంది. పరిపూర్ణమైన విధేయత కొరకు దేవుడు ఎదురు చూడలేదు. (ఆయన అలాగే కోరియున్నట్టయితే, అందరు నశించిపోయేవారే: 3:23; 6:23). కాని ఆయన *విశ్వాసంకొరకు* చూస్తున్నాడు; మన హృదయంలో విశ్వాసం ఆయనకు కన్పించినట్టయితే, మనం నీతిమంతులమైనట్టు ఆయన *లెక్కిస్తాడు* (5:4). అయితే "రక్షణ కేవలం విశ్వాసం వలననే" అని పౌలు ఉపదేశించలేదని నొక్కి చెప్పాలి. తాను మాట్లాడే విశ్వాసము *విధేయతతో* కూడిన విశ్వాసమని తన ఉత్తరాన్ని ఆరంభించి ముగిస్తాడు (1:5; 16:26). 10:16లో *విశ్వాసము*, *విధేయత* అనే భావాలు పర్యాయాలుగా అతడు ఉపయోగిస్తాడు.

రోమా పత్రికను బహు అందమైన ఉంగరంగాను, 8వ అధ్యాయం అందులో రత్నంగాను, 28వ వచనమైతే ఆ డైమండ్ (రత్నం)లో మెరిసే మెరుపుగాను ఉన్నట్టు పోల్చబడింది. దేవుని భిక్షకు, లేక ఆయన కరుణా హస్తాన్ని కనుపరచడానికి రోమా 8:28 బైబిల్లో మహా గొప్ప లేఖన భాగమైయుంది. ప్రతిదీ మంచిదని అది చెప్పలేదు, కాని సమస్తము *మేలు కలుగుటకై* సమకూర్చి దేవుడు తన పిల్లల కోసం సమకూర్చుతాడు.

రోమా 12 కంటె బైబిలు అంతటిలో అత్యంత శ్రేష్ఠమైన అభ్యాస భాగం ఏదీ లేదు. దాన్ని నేర్చుకో; తరువాత దానిననుసరించి నడుచుకో!

---

## పరిశుద్ధాత్మ ఏమి చేస్తాడు (రోమా 8)

మనం బాప్తిస్మం పొందినప్పుడు, దేవుడు మనకు పరిశుద్ధాత్మను వరముగా ప్రసాదిస్తాడు (అపొస్తలుల కార్యములు 2:38; గలతీయులకు 4:6 చూడు). ఈ వరము అనుగ్రహించడంలో క్రైస్తవులు అద్భుతములు చేయడానికి ఉద్దేశించింది కాదు. (క్రొత్త నిబంధన కాలంలో, క్రైస్తవులందరు ఈ వరము కలిగియున్నారు; కాని అందరు అద్భుతములు చేయగలవారు కారు.) ఈ వరము యొక్క ఉద్దేశమేమి? నేడు క్రైస్తవులుగా పరిశుద్ధాత్మ మనకు ఏమి చేస్తాడు?

దూరస్థుడైన పాపికి లేనిది నేడు క్రైస్తవునికి ఉంది. క్రైస్తవునికొరకు పరిశుద్ధాత్మ ప్రతిదీ చేయడు కాని, ఆయన ఏదో చేస్తాడు. ఫిలిప్పీయులకు 1:20లో, "**ఆత్మ** సమృద్ధిగా కలుగుటను" పౌలు సూచిస్తున్నాడు. గ్రీకులో "సమృద్ధియైన" ఏర్పాటు – "సమృద్ధిగా *కలుగుట*." పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు మనకు సమృద్ధిని దయచేస్తున్నాడు.

క్రైస్తవులలో నేడు పరిశుద్ధాత్మ కనీసం మూడు వేరైన విధానాల్లో పని చేస్తాడు: వాక్యం ద్వారా (ఎఫెసీయులకు 6:17; 2 పేతురు 1:21); ఆయన అంతరంగంలో నివసించుట (8:9, 11; 2 తిమోతి 1:14; 1 కొరింథీయులకు 3:16; 6:19; 1 యోహాను 3:14; 4:13); మరియు దైవకృతమైన దేవత్వంలోని వ్యక్తివలె (8:28). క్రైస్తవులకు ఆత్మ ఏమి చేస్తాడో లేఖనాలను మనం చదువుతుండగా, ఆయన ప్రతి కార్యమును ఎలా చేస్తారో అనే విషయంలో మౌఢ్యంగా ఉండరాదు. ఆయన మన పక్షంగా పని చేస్తాడు అనేదానికంటే ఎలా అని తెలుసుకొని (మరియు నమ్ముట) ముఖ్యం కాదు!

క్రైస్తవుల జీవితాల్లో పరిశుద్ధాత్మ పనిని గూర్చి తెలిపే గొప్ప లేఖన భాగము రోమా 8. ఈ అధ్యాయంలోని తొలి భాగంలో, ఆత్మ 18 లేక 19 సార్లు ప్రస్తావించబడ్డాడు! క్రైస్తవులుగా ఆత్మ మనకు ఏమి చేస్తున్నాడో అంతర్ దృష్టి కలిగియుండడానికి ఈ అధ్యాయాన్ని తిరిగి పరిశోధన చేద్దాం.

I. ఈ జీవితం మీద పరిశుద్ధాత్మ మనకు విజయం యివ్వగలడు (8:1–10).
   A. 1వ వచనంలో "కాబట్టి" అనే పదం 7వ అధ్యాయాన్ని సూచిస్తుంది, అది అపజయాన్ని గూర్చి పలికింది (7:15, 18, 19, 24ను గమనించు).
   B. క్రొత్త మూలము చేర్చబడింది: ఆయన దేవుని పరిశుద్ధాత్మ (1, 2, 4, 5, 9, 10 వచనాలు)! ఆత్మ ద్వారా, అపజయానికి ప్రతిగా మనం విజయం పొందగలం!

II. పరిశుద్ధాత్మ మరణంపై మనకు జయం యివ్వగలడు (8:11).
   A. దేవుని శక్తిచేత క్రీస్తు మృతులలోనుండి లేపబడ్డాడు. ఆలాగుననే మనయందు నివసించు ఆత్మచేత మనమును లేపబడుదుము.
   B. గమనించు: అందరం లేపబడుదుము గనుక, మంచివారైనా, చెడ్డవారైనా (యోహాను 5:28, 29), రోమా 8:11 నిత్య జీవపు పునరుత్థానాన్ని సూచింపవలసియుంది.

III. పరిశుద్ధాత్మ శోధన మీద మనకు జయము యియ్యగలడు (8:13).
   A. రోమా 7:24: "ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును?" జవాబు: ఆత్మ ద్వారా శరీర క్రియలను "చంపివేయగలం!" ఆత్మచే అంతరంగ పురుషునియందు శక్తి కలిగి బలపరచబడతాం (ఎఫెసీయులకు 3:16, 20).
   B. "క్రైస్తవ జీవితం జీవించడానికి నాకెప్పుడు చేతౌతుందో అప్పుడు బాప్తిస్మం పొందుతాను" అని మనం అప్పుడప్పుడు వింటూ ఉంటాం; అయితే ఒకడు మొదట క్రైస్తవుడు కాకుండను, పరిశుద్ధాత్మ సహాయం లేకుండను క్రైస్తవ జీవితాన్ని జీవించలేడు!

IV. అనిశ్చయతపై పరిశుద్ధాత్మ మనకు జయము నివ్వగలడు (8:14ఎ).

A. బైబిల్లో, దేవుడు తన ప్రజలను “నడిపిస్తున్నట్టు” చెప్పబడుతుంది. ఈ సందర్భంలో **ఆత్మ** క్రైస్తవులను “నడిపిస్తున్నట్టు” చెప్పబడింది. రెండు అత్యంతములను మానివేయాలి: మనం చేసే ప్రతి నిర్ణయంలో ఆత్మ బాధ్యుడనిగాని, మన జీవితం మీద ఏ ప్రభావం లేదని గాని అనకూడదు. ఆత్మ మనలను పలు విధాలుగా నడిపించవచ్చు.

1. అత్యంత నిశ్చయంగా (బహు తేటగా) ఆయన ప్రేరేపించిన బైబిలు ద్వారా.
2. యితర అవకాశాలు:
   - ఎ. దైవ ప్రభావమువలన వచ్చిన (“ద్వారం తెరువబడడంవలన”; 1 కొరింథీయులకు 16:9 చూడు; మొదలైనవి).
   - బి. మనస్సాక్షి ద్వారా.
   - సి. దైవభక్తిగల స్నేహితుల సలహా ద్వారా.

B. “ఎలాగు” అనే విషయంలో మనం మౌఢ్యంగా ఉండరాదు. అతి ప్రాముఖ్యమైన సంగతి ఏమంటే దేవుడు మన జీవితాల్లో పని చేస్తున్నాడని గ్రహించాలి (కీర్తనలు 37:23 చూడు).

V. అనిశ్చయత మీద పరిశుద్ధాత్మ మనకు జయము నియ్యగలడు (8:14బి–17, 23).

A. మనం బాప్తిస్మం పొందినప్పుడు దేవుడు తన ఆత్మను మనకు అనుగ్రహించాడనే వాస్తవం, దేవుని వారసులకు సంబంధించిన దీవెనలన్నిటితో పాటు, మనం దేవుని పిల్లలమనే బలీయమైన రుజువై యుంది!

1. “తొలి ఫలములు” (23 వ.) మిగిలిన కోత కాలమునకు గ్యారంటీ యిస్తున్నాయి.
2. “ప్రథమ ఫలములు” అంటే, “ఆత్మ యొక్క సంచకరువు” (ఎఫెసీయులకు 1:13, 14; 2 కొరింథీయులకు 1:21, 22; 5:5) “సంచకరువు” “గ్యారంటీ,” “తాకట్టు,” “అడ్వాన్స్ డబ్బు.” పరలోకానికి పరిశుద్ధాత్మ “ఎడ్వాన్స్ పేమెంట్!”

B. 16వ వచనం చూడు: “మనము దేవుని పిల్లలమని **ఆత్మ** తానే మన **ఆత్మతో** కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు.” “ముందటి కంటె యిప్పుడు శ్రేష్ఠమైన ఫీలింగును” అది సూచించదు. అది బైబిల్లోని వాగ్దానానికి పరిమితి అయ్యింది కూడ కాదు. కాని, తన ఆత్మ ద్వారా దేవుడు మనకు ఏమి చేశాడో మనం చూస్తుండగా, ఆయన మనలను ప్రేమిస్తున్నాడనియు మనము ఆయన పిల్లలమనియు నమ్మించుతాడు!

ఇది మనకు ఎట్టి నమ్మికనిస్తుంది!

VI. పరిశుద్ధాత్మ బలహీనత మీద మనకు జయమునిస్తాడు (8:26, 27).

A. ఆయా సమయాల్లో మనమందరం *బలహీనులంగా* ఉంటాం. పరిశుద్ధాత్మ మన బలహీనతలలో *సహాయం* చేస్తాడు: "సహాయము చేయుట" అనేది సంయుక్త గ్రీకు పదంనుండి వచ్చింది. *Sunantilambano: sun* ("తో") *anti* ("ఎదురుగా, వ్యతిరేకముగా"), *lambano* ("తీసికొను లేక పొందు"). ఒక వ్యక్తి మోయడానికి వల్లకాని బరువైన వస్తువును తీసికొనడానికి ప్రయత్నిస్తున్నట్టు ఊహించు. దానిని పట్టడానికి *మరో ప్రక్కను నిలిచి నీతో పట్టాలి.* "అలా పట్టేవాడు" పరిశుద్ధాత్మ. నీవు ఒంటరిగా చేయలేనిదాన్ని చేసేలా చేస్తాడు!

B. పరిశుద్ధాత్మ మనకు సహాయం చేయడంలో ప్రత్యేకమైన ఉదాహరణ యివ్వబడింది: మనం *ప్రార్థించేటప్పుడు* ఆయన మనకు సహాయం చేస్తాడు "ఉచ్చరింప శక్యము కాని మూలుగులతో" – దాన్ని మనం మాటల్లో పెట్టలేం.

ముగింపు

A. మన జీవితాల్లో ఆయన పని చేయక మునుపు పరిశుద్ధాత్మను గూర్చి ప్రతిదీ మనం గ్రహించనవసరం ఉందా? లేదు. "ఆత్మానుసారముగా జీవించుట" (4 వ.) మన జీవితాల్లో ఆత్మ యొక్క పనికి తాళమైయుంది. అంటే, ఆయన మనకు అనుగ్రహించినట్టు క్రొత్త నిబంధనలో కన్పించే ఆదేశాలకు లోబడడం!

B. పరిశుద్ధాత్మ నీలో నివసించుచున్నాడా? లేకుంటే, నీవు క్రీస్తువాడవు కావు (9 వ.)! ఈ ఆశ్చర్యకరమైన వరమును పొందడానికి నీవు బాప్తిస్మం పొందవలసియుంది.